

7లో..

# 'కడియం' దూకుడు

- జోరుగా ఎన్నికల ప్రచారం
- కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన
- బీఆర్ఎస్‌కే యువత మద్దతు
- గులాబీ జెండా ఎగరాలి
- స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 122 గురువారం | 09 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



# ర్యాలీకో ప్రచారానికో రేటు

- బలప్రదర్శన కోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడని అభ్యర్థులు
- మీటింగులు, ర్యాలీలకు రూ.300, రోజువారి ప్రచారానికి రూ. 200
- ఆటో కిరాయి అదనంగా రూ.1000
- పేమెంట్ విషయంలో బ్యాంక్ ఎదుటే కొట్టుకున్న టీం మెంబర్స్
- డోర్నకల్‌లో కేసు నమోదు
- ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు







అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పార్టీల నేతలు బలప్రదర్శనకు దిగుతున్నారు. ప్రజల్లో తమ పలుకుబడిని చాటుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. తమకు జనంలో పలుకుబడి ఉందని నిరూపించుకునేందుకు ఖర్చుకు వెనుకాడకుండా కిరాయి మనుషులను ఏర్పాటు చేసుకుంటున్నారు. రోజువారి ప్రచారానికి ఒక రేటు..మీటింగులు, నామినేషన్లు వేసే రోజు నిర్వహించే ర్యాలీలో పాల్గొనేందుకు మరో రేటు చొప్పున ఫిక్స్ చేసుకున్నారు. వీరిని తీసుకొచ్చేందుకు ఆటో కిరాయి కూడా అభ్యర్థులే భరించాల్సి ఉంటుంది. వాళ్లు, వీళ్లు అని కాదు అన్ని పార్టీలు కిరాయి మనుషులపైనే ఆధారపడుతున్నారు. అయితే చెల్లింపుల్లో టీం మెంబర్స్ కక్కుర్తి పడడంతో విషయం పోలీస్ స్టేషన్ల వరకూ పోతోంది. డోర్నకల్ లో పేమెంట్ విషయంలో బ్యాంక్ ఎదుటే టీం మెంబర్స్ కొట్టుకోవడం వివాదాస్పదమైంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి కూపీ లాగుతున్నారు. ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, డోర్నకల్

వివరాలు 2లో..





2లో

## నరకాసుర వధ తర్వాతే..

- దీపావళి నోములు
- వేద బ్రాహ్మణులు ఇదే చెబుతున్నారు
- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం



8లో



8లో

## డీలర్ దయాకర్.. డాలర్ దయాకర్ అయ్యాడు..

- టీడీపీని ముంచింది ఆయనే
- పాలకుర్తి సభలో రేవంత్

# ర్యాలీకో ప్రచారానికో రేటు



**బలప్రదర్శన కోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడని అభ్యర్థులు**

**మీటింగులు, నామినేషన్లకు రూ.300 రోజువారి ప్రచారానికి రూ.200**

**ఆటో కిరాయి అదనంగా రూ.1000**

**పేమెంట్ విషయంలో బ్యాంక్ ఎదుటే కొట్టుకున్న టీం మెంబర్స్**

**డోర్నకల్‌లో కేసు నమోదు**

**ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు పోటీపడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అధికార బీఆర్ ఎస్ తోపాటు కాంగ్రెస్, బీజేపీలు బలప్రదర్శనకు దిగుతున్నాయి. తగ్గేదే లే అన్నట్లుగా భారీ సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. అయితే ఉదయం ఒక పార్టీకోసం ర్యాలీలో పాల్గొన్న వారే సాయంత్రానికి కండువా మార్చి మరో పార్టీలో కనిపిస్తున్నారు. అన్ని పార్టీలు తమ బలం, బలగాన్ని ప్రదర్శించుకోవాలన్న నెపంతో ఖర్చుకు ఏమాత్రం వెనుకాడకుండా అడ్డమీది కూలీలను తోలుకొచ్చినట్లు కిరాయి మనుషులను తెచ్చుకుంటున్నారు. ఏ నాయకుడు వచ్చినా, ఎవరు మీటింగ్ పెట్టినా అధిక సంఖ్యలో కనిపించేది వీరే. కిరాయి మనుషులతోనే సభా ప్రాంగణాలు కిక్కిరిసి పోతున్నాయి. ర్యాలీలు జన సంద్రంగా మారుతున్నాయి. దీంతో ప్రజల్లో మా పలుకుబడికి ఢోకా లేదంటూ సదరు నాయకులు సక్కలు గుద్దుకుంటున్నారు. గెలిచేది మనమే..అధికారంలోకి వచ్చేది మనమే అంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

### భారీ జనసమీకరణ..

డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి ఇటీవల నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశాడు. తనకు ప్రజల్లో ఆదరణ మెండుగా ఉందన్న భ్రమకలిగించేలా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందుకోసం భారీ సంఖ్యలో కిరాయి మనుషులను తరలించాలంటూ తన టీమ్ మెంబర్లను పురమాయించాడు. మరిపెడ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అక్కడే ఉన్న రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసే సమయంలో తనకు మద్దతూ పలికేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ రూ.300 ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. సార్ ఆదేశాలను చెవికి ఎక్కించుకున్న టీం లీడర్లు, మెంబర్లు భారీ సంఖ్యలో జనసమీకరణ చేశారు. జిల్లాలోని వివిధ మండలాలనుంచి నుంచి అధిక సంఖ్యలో జనాన్ని తరలించారు.

### రూ.14 లక్షలు ట్రాన్స్ ఫర్..

డోర్నకల్ మండలంలోని వెన్నారం, చిల్కోడు, బొడ్రాయి తండా, బంకట్ సింగ్ తండా, మల్లాయికుంట తండా, టంకు తండా, తోడెళ్లగూడెం, బూరుగుపాడు గ్రామాల నుంచి ఆటోల ద్వారా జనాలను మరిపెడ మండల కేంద్రానికి తరలించి బల ప్రదర్శన నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి రూ.300 చొప్పున, తీసుకొచ్చిన ఆటో వారికి రూ.వెయ్యి చొప్పున కిరాయి డబ్బులు చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు. నామినేషన్ తతంగం ముగిసిన వెంటనే ఒక్కొక్కరు తీసుకొచ్చిన వారి సంఖ్యను లెక్కగట్టి టీమ్ మెంబర్ల అకౌంట్లలో డబ్బులు జమ చేశారు. ఇందులో చిలుకోడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అకౌంటుకు రూ.7 లక్షలు, బొడ్రాయి తండాకు చెందిన మరో వ్యక్తికి రూ.7 లక్షలు తమ ఖాతాలో జమ అయ్యాయి.

### ఇక్కడే ట్విస్ట్..

ఇదిలా ఉండగా మరుసటి రోజు ఉదయం చిలుకోడు గ్రామ టీం ఇంచార్జి నుంచి తొడళ్లగూడెం టీం మెంబర్ కు రూ.ఒక లక్ష ట్రాన్స్ ఫర్ జరుగగా, వెన్నారం గ్రామ టీం ఇంచార్జికి రూ.3 లక్షలు ట్రాన్స్ ఫర్ జరిగింది. ఆన్ లైన్ పేమెంట్ నిబంధనల మేరకు రోజుకు ఒక లక్ష రూపాయలు మాత్రమే ట్రాన్స్ ఫర్ చేసుకునే సదుపాయం ఉంటుంది. అయితే మరో లక్ష రూపాయల బదిలీ కోసం 24 గంటలు వేచి చూడాల్సి వచ్చింది. దీంతో మరిపెడ నామినేషన్ కోసం డోర్నకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి జనాలు వారిని తీసుకెళ్లిన టీమ్ మెంబర్లు, ఒప్పంద దారులపై ఒత్తిడి పెంచారు. గ్రామంలోని ఆటోతోపాటు ప్రజలకు ఒప్పందం ప్రకారం రావాల్సిన డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజులు చిలుకోడు, బొడ్రాయితండా గ్రామాల్లో టీం మెంబర్ల ఇంటికి తిరుగుతూ ఓప్పందం ప్రకారం తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలంటూ ప్రశ్నిస్తున్నారు.

### కొట్టుకున్న టీం మెంబర్స్..

ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక బొడ్రాయి తండా వాసి ఖమ్మంలోని ఓ బ్యాంక్ లో రూ.లక్ష డ్రా చేశారు. ఈ విషయం తెలుసుకున్న చిల్కోడు, వెన్నారం టీం ఇంచార్జులు అక్కడికి చేరుకొని వాగ్వివాదానికి దిగారు. బ్యాంక్ ఎదుటే కొట్టుకున్నంత పని చేశారు. ఇద్దరూ కలిసి ఖమ్మం నుంచి వేయి మందిని మరిపెడకు తరలించామని తమకు ఇచ్చిన రూ.7 లక్షల సరిపోలేదని మరో లక్ష రూపాయలు ఇవ్వాలని, అదే విధంగా తమకు వాట కావాలని బొడ్రాయితండాకు చెందిన వ్యక్తిని బెదిరింపులకు గురి చేశారు. దీనికి అతను ససేమీర అనడంతోపాటు ఇద్దరూ ప్రదర్శించిన చేతివాటం వివరాలను తమ సార్ కు చెబుతానంటూ హెచ్చరించారు.

### పోలీస్ స్టేషన్‌కు చేరిన వ్యవహారం..

కాగా అభ్యర్థి నుంచి తీసుకున్న డబ్బులు ర్యాలీకి తరలివచ్చిన వారికి ఇవ్వటంలేదన్న విశయం ఆ నోట ఈ నోట పోలీసులకు చేరింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి జరిగిన ఘటనపై వాకాబు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రలోభాలకు గురిచేయడంతోపాటు డబ్బులు చెల్లిస్తామంటూ మోసగించడం, భారీగా నగదు బదిలీ లాంటి విషయాలపై విచారణ జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఈ సంఘనతో సంబంధం ఉన్న ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

### కేసు నమోదు చేసాం : సీఐ ఉపేందర్

డబ్బులు ఇస్తామని ప్రజలను తరలించి నగదు బదిలీకి పాల్పడిన బొడ్రాయి తండాకు చెందిన రాంమూర్తిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్ వివరణ ఇచ్చారు. జరిగిన విశయంపై, లావాదేవిలపై ఇన్వెస్టిగేషన్ జరుపుతున్నామని వెల్లడించారు.




# నరకాసుర వధ తర్వాతే.. దీపావళి నోములు

**వేద బ్రాహ్మణులు ఇదే చెబుతున్నారు**

**ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నరకాసుర వధ తిలకించిన తర్వాతే నోములు, దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటే పుణ్యప్రదమని వేద బ్రాహ్మణులు చెబుతున్నారని నరకాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. గురువారం ఉర్సు గుట్ట కుడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుష్టశిక్షణ, శిష్ట రక్షణే లక్ష్యంగా భగవంతుడు అనేక కాలాల్లో అనేక రూపాల్లో అవతరించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అదే విధంగా లోక కంఠకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణుని అవతారంలో సత్యభామా సమేతుడై వధించాడన్నారు. అయితే చరిత్ర ప్రజలందరికీ తెలియాలన్న లక్ష్యంతో గత 19 సంవత్సరాలుగా నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి కార్యక్రమం ఉండదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదరణ లభించడంలేదన్నారు. దాతల సహకారంతోనే దీనిని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో పురాతన ఇతిహాసాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.

### 11న నరకాసుర వధ..

ఈ నెల 11వ తేదీ శనివారం సాయంత్రం 8 గంటలకు ఉర్సు గుట్ట కుడా మైదానంలో నరకాసుర వధ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మరుపల్ల రవి ప్రకటించారు. ప్రతి ఏడు మాదిరిగానే 70 అడుగుల నరకాసుర విగ్రహాన్ని శక్తివంతమైన బాణ సంచాతో తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 5గంటలకు ఉర్సు ప్రతాప్ నగర్ నుంచి శ్రీకృష్ణ, సత్యభామ వేషదారణలతో స్థానిక కళాకారుల చెక్క భజనలతో మేళ తాళాలతో పురవీధుల గుండా ఊరేగింపుతో రథం బయలు దేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవునూరి రాంమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శులు వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్స్ మాటేటి శ్యామ్, వంగరి సురేష్, కార్యవర్గ సభ్యులు అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, మరుపల్ల శివ, పోలెపాక మల్లేశం, తౌటం నర్సంహ, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి బైక్ ర్యాలీ

**దేవరుప్పులలో భారీగా తరలి వచ్చిన జనం**

**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం కేంద్రంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలిలో మంత్రి, పాలకుర్తి బీఆర్ ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. దీంతో దేవరుప్పుల ప్రధాన రహదారి గులాబి జెండాలతో నిండిపోయింది. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. రైతులకు ఉచిత కరెంటు, రైతుబీమా, రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించి పండిన పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ప్రతి తండాకు, గూడెంకు మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆడబిడ్డ కళ్యాణానికి రూ.1,00,116 ఇచ్చి మేనమామగా ఆదుకున్న కేసీఆర్ కు అందరూ అండగా ఉండాలన్నారు. పేద ప్రజలకు సంక్షేమ కోసం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, జడ్పీటీసీ భార్గవి సుందర్ రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంత్, బీసీ సెల్ మండలం అధ్యక్షుడు మేకల సంపత్, జేరిపోతుల సాయిలు, రామ్ సింగ్, కోతి ప్రవీణ్, యువజన నాయకులు గడ్డం రాజు భానోత్ నవీన్, మధు, కార్యకర్తలు అభిమానులు సర్పంచులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చల్లా దంపతుల ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేస్తున్న సందర్భంగా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే చల్లా దంపతులు దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. అలాగే గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారిని రకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి –జ్యోతి దంపతులు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## అరూరి నామినేషన్ డిపాజిట్‌కు నగదు అందించిన చిన్నారులు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు నామినేషన్ కు డిపాజిట్ మొత్తాన్ని హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు వేముల చాతుర్య, బ్రాహ్మిణిలు అందించారు. గురువారం ఉదయం భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ కు వారు ఆ మొత్తాన్ని అందజేశారు. ముచ్చటగా మూడోసారి గెలవాలని ఆకాంక్షించారు. 2018ఎన్నికల సందర్భంలోనూ అరూరి రమేష్ కు ఈ చిన్నారులు నామినేషన్ మొత్తాన్ని అందించడం విశేషం.

## సొంత గూటికి సురేష్ గౌడ్

### రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన మెర్గు సురేష్ గౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసిన ఆయన పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారు. గత ఆరు నెలల క్రితం రిటైర్డ్ పోలీస్ అధికారి కటంగూరి రాంనరసింహారెడ్డి స్థాపించిన ఆర్ఎన్ఆర్ సేవాదళ్ అనే స్వచ్ఛంద సంస్థలో చేరి కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. ప్రస్తుతం రాంనరసింహారెడ్డి కూడా రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. సురేష్ గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకోనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తూర్పులో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

### బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 21వ డివిజన్ కు చెందిన సుమారు 50మంది ఓబీసి వరంగల్ జిల్లా కో-ర్డినేటర్ కోమాకుల నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి తూర్పు నియోజకవర్గ బీజేపీ అభ్యర్ధి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత, ప్రజలు బీజేపీలో చేరుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్య, జీవనోపాది లేక పోవటం, నియోజక వర్ లోని ఎన్నో సమస్యలకు గత ప్రభుత్వాలు పరిష్కారం చూపకపోవడం కూడా ఒక కారణమన్నారు. రేపటి భవిష్యత్తు యువత మీదే ఆదారపడిందని, వారికి విద్యా ఉపాధి అవకాశాలు, జీవనోపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. కానీ ఇప్పటి వరకు తూర్పు నయోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారెవరూ వారి భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించలేదని, వారిని తమ అవసరాలకు వాడుకొని వదిలేశారే తప్ప వారికొక దారి చూపించలేకపోయారని విమర్శించారు. బీజేపీని ఇంతలా ఆదరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని, భవిష్యత్తులో యువతకు భరోసా కల్పించేలే కంపెనీలను, పరిశ్రమలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ నాగవెల్లి సునీల్, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు మాడిపెల్లి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కోమాకుల భరత్, కోమాకుల రేవంత్, వద్యరావు హర్షవర్దన్, వద్యరాపు లావనీతచారి, మామిదాల సాయితులసీరామ్, మండల భానుప్రకాశ్, గుండేటి విష్ణు వర్దన్, కక్కెల ఆకాష్, ఎర్రం దీపక్, వడ్నాల సిద్దార్ద్, దోర్నాల బద్రినాద్, మాలకుమ్మరి జయప్రకాశ్, బొజ్జ రాహుల్, సాయిని సురేష్, మాటేటి హేమంత్, పాండవుల శశాంక్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీసీ సీఎం జపం

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదించని బీజేపీ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. కేవలం ఎన్నికల లబ్ధి కోసమే బీసీ ముఖ్యమంత్రి రాగం తీస్తున్నారన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్ట లేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో బీసీలకు తగిన నిధులు కేటాయించకుండా బీసీలకు తీరని అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు లక్షలాది కోట్ల రూపాయల దేశ సంపదను ధారాదత్తం చేసిందన్నారు. బీసీనని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయకపోవడం బీసీల ఎడల వారికున్న చిత్తశుద్ధి ఏమిటో తెలుపుతుందన్నారు. చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. మాయ మాటలతో బీసీలను వంచిస్తున్న మోసపూరిత దగాకోరు పాలక పార్టీలకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు రావాలని బండ ప్రకాష్‌కు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 11 శనివారం ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజలకు సందేశం ఇవ్వాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ కు ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. సాయంత్రం 5:00 గంటల నుంచి సంస్కృతిక కార్యక్రమాలు మొదలై రాత్రి 8:00గంటల వరకు 70ఫీట్ల ఎత్తు గల నరకాసుర వధ విగ్రహానికి పెద్ద ఎత్తున బాణాసంచా అమర్చుతామని ఆ నరకాసురుని తమ చేతుల మీదుగా వధించాలని ఆయనను కోరారు. అలాగే మహానగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణికి, ఎన్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నన్నపునేని వాణి దేవి నరేందర్ కు, భద్రకాళి దేవస్థాన ప్రధాన పూజారి చైర్మన్ శేషు కు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఆహ్వాన పత్రిక ఇచ్చిన వారిలో కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, తవుటం నరసింహ, కొమ్ము రాజులు ఉన్నారు.

# స్వరాష్ట్రంలోనూ నిరుద్యోగులకు నిరాశే

### నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి గురువారం వేయి స్థంబాల గుడి నుంచి భారీ ర్యాలితో బయలుదేరి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, విద్యార్థులను నిర్వీర్యం చేసిందన్నారు. టీఎస్పీఎస్సీ వైఫల్యం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలిందన్నారు. ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయిందన్నారు. ఏ ఒక్క విద్యాసంస్థను పునరుద్ధరించలేదని విమర్శించారు. వరంగల్ పశ్చిమ ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు కళాకారులు నగర ప్రజలు నన్ను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీఐ వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జి రవీంద్ర ఉత్తమ రావు దల్వి, వరంగల్ వెస్ట్ ఏఐసీసీ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఏఐసీసీ సభ్యులు కొండపల్లి దయాసాగర్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఖుస్రు పాష, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ రాజయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కౌటిల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహన్, అబూబకర్, సుంచు అశోక్, ఏ.నాగరాజు, బుద్ధా జగన్, గుంటి కుమార్, సీనియర్ నాయకులు పులి రాజు, ఎంవీ రాజు పాల్గొన్నారు.

# ఆదరించండి..మరింత అభివృద్ధి చేస్తా

## సతీసమేతంగా ఎమ్మెల్యే గండ్ర పూజలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, గురువారం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ పత్రాలతో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా, ఎమ్మెల్యేగా గెలుపు ఆకాంక్షిస్తూ, స్వామి వారి ఆశీస్సులు కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నానని, ప్రజలు మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందుంచానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్, కోడవటంచ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సినీ కళాకారుడు తాళ్లపెల్లి దామోదర్ గౌడ్, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, సర్పంచులు పబ్బ శ్రీనివాస్ గౌడ్ కుసుంబా రంజిత్, గంపల సుమలత భాస్కర్, పోనగంటి తిరుపతి, నడిపెల్లి శ్రీనివాస్ రావు, అంబాల చందు గౌడ్, బొక్క భాస్కర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్ రావు, మైస సుమలత భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఐలి శ్రీధర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గండ్ర రమణా రెడ్డి గెలవాలని పూజలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి ఎన్నికల్లో గెలవాలని కోరుతూ రేగొండ మండలం చెంచుపల్లి గ్రామస్తులు కోటంచ ఆలయంలో పూజలు చేశారు. గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నామినేషన్ సందర్భంగా 100మంది గ్రామస్థులు వాహనాలలో కోటంచ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో అధిక మెజార్టీతో గెలవాలని కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసి, బడి, రోడ్లు, ఇండ్లు నిర్మించి తాగునీరు పెన్షన్ లు ఇచ్చి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. అప్పుడు చారి సాబ్, ఇప్పుడు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ లేకపోతే మాకు గ్రామం ఉండేది కాదని, ఇంత వెనకబడ్డ తమకు రోడ్లు, అంగన్వాడీ, గ్రామానికి కార్యదర్శి, గోదాం, తాగునిరు ఇవన్నీ ఉండేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లస్మక్క, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి, యూత్ నాయకులు రాంబాబు, గ్రామస్తులు ఐలయ్య రాధ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను విస్మరించిన బీఆర్ఎస్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ఐనవోలు మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు పైండ్ల సంపత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రోడ్ షోలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కుటుంబం తప్ప తెలంగాణ ప్రజలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. స్థానికేతరుడైన అరూరి రమేష్ ని ఈ ప్రాంత ప్రజలు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా ఎన్నుకుంటే ఆయన అన్ని మండలాలలో గెస్ట్ హౌస్ కట్టుకున్నడు తప్ప వర్ధన్నపేట ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగితేలుతూ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించాడని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి శంకరగిరి మాన్యాలు పంపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఇదే సరైన సమయమని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా ఆరు గ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోను తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు. అనంతరం కక్కిరాలపల్లి గ్రామం నుంచి భారీగా నాయకులు అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## 17న పరకాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

### సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈ నెల 17న పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వేలాది మంది బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని, ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే పరకాల నియోజకవర్గం పరకాల మండలం హైబోతు పల్లి గ్రామం నుంచి పలువురిని కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మునిగి పోయిన నావా అని, దానిలో ఎవరు ఉండరని, కారు జోరును ఎవరు ఆపలేరని అన్నారు. ప్రజలందరూ ఐక్యతతో బీఆర్ ఎస్ పార్టీ కి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గౌడ సారయ్య, ఎండీ రాజక్, కంచ ఎల్లయ్య, కంచ చేరాలు, కంచ అయిలయ్య, ఎండీ బాషుమియా, ఎండీ రాజ్ మహ్మద్, కేతిరి సాంబయ్య, కేతిరి చంద్రయ్య, కేతిరి, మహ్మద్ అంజాద్, ఎండీ యాకుబ్, నీల అశోక్, కుమ్మరి రాజేష్, కుమ్మరి మధుకర్, కుమ్మరి రాకేష్, కోలే నాగరాజు, గొట్టి వివేకానంద ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండల కేంద్రంలోని తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం భూపాలపల్లి డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో పీహెచ్ సీ సిబ్బంది పని తీరును పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. డీఎంహెచ్ ఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా పీహెచ్ సీకి విచ్చేసిన డీఎంహెచ్ ఓ మధుసూదన్ ని తాడిచెర్ల ఆరోగ్య కేంద్రం సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ, పీహెచ్ సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ డిస్పెన్సర్ బహుకరణ



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ధర్మసాగర్ కు చెందిన తెలంగాణ గెజిటెడ్ అధ్యాపక సంఘ రాష్ట్ర నాయకుడు గంగారపు రమేష్ రూ. 20 వేల విలువగల వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించారు. పుట్టి పెరిగి ప్రజలు ప్రయోజకుడిగా మారి గ్రామానికి తిరిగి సేవ చేయడం అత్యంత గొప్ప మానవ ధర్మం అని ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వంతో పాటు పౌర సమాజం తోడ్పాటు అందించినప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థలు వర్ధిల్లుతాయని చెప్పారు. సామాజిక బాధ్యతతో రమేశ్ వితరణ అనేక మందికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. దాత రమేశ్ మాట్లాడుతూ సమాజానికి తిరిగి చెల్లించే వెలుగులో కళాశాలకు తన వంతు సహకారాన్ని అందించానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల వికాసానికి అస్నాల శ్రీనివాస్ కార్యాచరణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రేరణగా మార్గదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. ఒక ఉద్యమంగా కళాశాల వికాసం కృషిచేస్తానని తెలిపారు. అనంతరం రమేశ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, బాబురావు, రాములు, అజమ్, గణేష్, మంజుల, ప్రభాకర్, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంగా రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు ముందు భద్రకాళి ఆలయంలో రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు, జంగా రాఘవరెడ్డి మధ్య మాత్రమే పోటీ ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తనకు ప్రత్యర్థి కాదని జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని హౌస్ బుజుర్గ్ గ్రామంలో ఎండీ నజీర్ ఆధ్వర్యంలో సుమారు 40మంది యువకులు, గ్రామస్తులు బీజేపీలో చేరగా వారికి బీజేపీ రాష్ట్ర నాయకులు మంద అయిలయ్య, వంగాల సమ్మిరెడ్డి, కన్నెబొయిన రాజయ్య యాదవ్ కాషాయపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో విసుగెత్తి బీజేపీ చేరామని తెలిపారు. మాకు ఎలాంటి పథకాలు అందలేదని, తొమ్మిది 9 సంవత్సరాల నుంచి మభ్యపెడుతూ దాటవేస్తూ వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గుల్లపల్లి వెంకన్న, బొల్లెపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి మూలాధారం సంస్కృతం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల వరంగల్ సెమినార్ హాల్ లో కళాశాల విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఆకారపు హరీష్ కుమార్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించగా విస్తృత ఉపన్యాసానికి విచ్చేసినటువంటి కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సీహెచ్ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ సెంట్రల్ యూనివర్సిటీ తిరుపతి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి మూలాధారం సంస్కృతం అనే అంశం మీద వారు విస్తృత ఉపన్యాసం చేశారు. సంస్కృతం మన జీవన ఆధారం కాబట్టి సంస్కృతం లేకుండా మనం జీవనం సాగించలేమనే విషయాన్ని తెలుపుతూ ఆర్యభట్ట చాణిక్యులు లాంటి గొప్ప మహర్షులు సంస్కృతంలో అనేకమైన రచనలు చేయడం జరిగింది. సంస్కృత భాష చాలా పురాతనమైనదని రామాయణం మహాభారతం అనేక గ్రంథాలు ఉప నిషత్తులు వేదాలు సంస్కృతంలో వేదవ్యాసుల వారు రాయడం ఇంకా వారు మాట్లాడుతూ వారి గురువు భాష్యం విజయసారథిని సంస్కృత భాషలో అనేకమై రచనలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి రంగాచార్యులు, మేకల లింగమూర్తి, పి.జయ కృష్ణ, శ్రీధర్ల కుమారస్వామి, శెట్టి దేవరాజు, వై.సుష్మిత విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు రవీందర్, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ తనను దీవించడానికి వచ్చిన అవ్వలకు అక్కలకు అన్నదమ్ములకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వచ్చాక ఇంటికో ఉద్యోగం అన్నాడని, ఊరికి ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, ఒక్క కేసీఆర్ కుటుంబం బాగుపడ్డది వాళ్లకు మాత్రమే కొలువులు వచ్చాయని ఎద్దేవా చేశారు. గత 70సంవత్సరాలుగా ఒక్క బీసీ బిడ్డ కూడా ముఖ్యమంత్రి కాలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అని ఇటీవల అమిత్ షా ప్రకటించారని తెలిపారు. ఎవరు అధికారంలోకి వచ్చినా పింఛన్లు ఆగవు,కేసీఆర్ నాగలిదున్ని సంపాదించిండా ప్రజలు కట్టిన టాక్స్ అంటే అది మన సోమ్మని అన్నారు. బీసీలకు 50కి పైగా టికెట్లు ఇచ్చిన ఘనత భారతీయ జనతా పార్టీది అని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డబ్బులు నమ్ముకుంటే నేను మాత్రం ప్రజలను నమ్ముకున్నానని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ కుమార్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధికి బాటలు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఎల్కతుర్తి మండలం దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్, గోపాలపూర్, బావుపేట, ఆరెపల్లి, గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో గురువారం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి మాజీమంత్రి పెద్దిరెడ్డి, హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో అరిగోసపడ్డాం, స్వరాష్ట్రంలో పది సంవత్సరాల నుంచి అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలతో దేశానికే ఆదర్శంగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ముందుకు పోతుందని తెలిపారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ ను మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా చెప్యాల రామారావు

**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా చెప్యాల రామారావుకు బాధ్యతలు అప్పగించినట్లు భూపాలపల్లి జిల్లా ఇంచార్జి డీసీఓ శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. పలు ఆరోపణలపై ఏడాది క్రితం చైర్మన్ సస్పెండ్ కాగా తాజాగా రాష్ట్ర హైకోర్టు ఆ సస్పెన్షన్ పై స్టే విధించడంతో తిరిగి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది చేసిన పొరపాటు వల్ల ఏడాది కాలం సస్పెన్షన్ లో ఉండాల్సి వచ్చిందని, ఇకపై పీఏసీఎస్ లో ఎటువంటి అవకతవకలు జరగకుండా తగు చర్యలు చేపట్టి రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బీసీలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదు

### బీజేపీ నేత డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీసీలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయ చందర్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని బీజేపీ రూరల్ కార్యాలయంలో అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బీజేపీ గెలుస్తుందన్నారు. బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తిగా వ్యతిరేకత ఉందని, బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని, గత ఎన్నికలలో మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు ఇంతవరకు అమలు పరచలేదని ఎద్దేవా చేశారు. పరకాల ఎమ్మెల్యే పరకాలకు తీవ్ర అన్యాయం చేశారని, అమరవీరుల జిల్లా ఏర్పాటు చేయకుండా అమరవీరులను అవమాన పరచాడని జిల్లా ఏర్పడే సమయంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీలంక బీచ్ లో ఎంజాయ్ చేశాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలతో నడుస్తుందని దానిపై ప్రజలకు ఎవరికీ నమ్మకం లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీ ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలకు అవకాశం కల్పించిందని, తెలంగాణ ముఖ్యమంత్రి బీసీ నాయకుడికి ప్రకటించడంతో రాష్ట్రంలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని గుర్తు చేశారు. బీజేపీ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన గుండాలతో ఓటర్లను బెదిరిస్తున్నారని అన్నారు. పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కార్యదర్శి పరకాల రూరల్ మండలం ఇంచార్జి ఎర్రం రామన్న, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, పరకాల మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కొమ్మిడి మహేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కసగాని రాజ్ కుమార్, పరకాల మండల ఉపాధ్యక్షుడు వడ్ల మహేందర్, పరకాల మండల కార్యదర్శి కోయ్యాడ రమేష్, పరకాల మండల కోశాధికారి ఏదునూరి లింగయ్య, పరకాల మండల యువమోర్చా అధ్యక్షుడు కాసాగాని సాయికుమార్, పరకాల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొయ్యడ చిరంజీవి, పరకాల మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోనూరు వీరస్వామి గౌడ్, కామారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ చిర్రా స్వర్ణలత చక్రపాణి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నర్సంపేట నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రచారం ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. బతుకమ్మలు బోనాలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి మీరే నాకు ఓటు వేయాలన్నారు. ఇంకా మిగిలిన అభివృద్ధిని కూడా చేస్తానని హామీ ఇచ్చారు . గత 50సంవత్సరాల నుంచి అభివృద్ధి చేయని నాయకులు ఇప్పుడు అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అమీనాబాద్ చుట్టుపక్కల తండాలకు సీసీ రోడ్లు వేయించింది నేనేనని తెలిపారు. 2014 సంవత్సరంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న దొంతి మాధవరెడ్డి పైసా పని కూడా చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం ఎలక్షన్ ఇంచార్జి రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ పత్తి నాయక్, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి , కంది కృష్ణ చైతన్య రెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్, రైతుబంధు సమితి డైరెక్టర్ బుర్రి తిరుపతి, మాజీ అధ్యక్షుడు వెంకన్న, జడ్పీటీసీ రాంరెడ్డి, అమీనాబాద్ కష్టర్ ఇంచార్జిలు , మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

### సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా నియంతృత్వ విధానాలను అనుసరిస్తున్న కేసీఆర్ పార్టీని, దేశవ్యాప్తంగా బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలను, ప్రైవేటీకరణను అమలు జరుపుతున్న భారతీయ జనతా పార్టీని ఓడించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ పడమర కోట చమన్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద భారత విప్లవోద్యమ నాయకులు ప్రతిఘటన పోరాట నిర్మాత, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అమరుడై 39సంవత్సరాలైన సందర్భంగా ఆయనకు న్యూ డెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులను కాలరాల్చిందని బూటకపు వాగ్దానాలతో మళ్లీ అధికారంలోకి రావడం కోసం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ వస్తే విద్యా ఉద్యోగ అవకాశాలు పెరిగి, అలాగే రైతులకు మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని కానీ అందుకు వ్యతిరేకంగానే కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన విమర్శించారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామనే మాట అబద్ధమని తేలిందని, పేద ప్రజల భూములను దళితుల అసైన్డ్ భూములను అధికార పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కబ్జాలు చేశారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని మండిపడ్డారు. దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజంను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పాలకుర్తి సత్యనారాయణ, పీడీఎస్ యూ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు తీగల జీవన్, మైదం సంజీవలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నాయకులు బన్న నర్సింగం, బండి కుమార్, ఇనుముల కృష్ణ, అక్బర్, రాజేందర్, పీవైఎల్ నాయకులు హరిబాబు, ప్రజా కళాకారులు విజయపాల్, ఆకుల కుమారస్వామి, రవి, వేణుమాధవ్ లతో పాటు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురువారం 09, నవంబర్ 2023
www.warangalvoice.net

# అభివృద్ధికి అహర్నిశలు పాటుపడ్డా

## చీఫ్ విప్ వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, కేసీఆర్ దీవెనలతో ఐదోసారి అసెంబ్లీలో అడుగు పెట్టెందుకురేపు ఉదయం 9:30 గంటలకు భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గతంలో, ఇప్పుడు, రానున్న రోజుల్లో ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉన్నాను. పార్టీ ప్రతిష్టత కోసం నిరంతరం పాటుపడుతూ నిబద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలా పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తన నిబద్ధతను గుర్తించి 2009 సంవత్సరం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఐదోసారి నన్ను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కేసీఆర్ కు, సహకరించినందుకు కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ నగరం ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. అప్పటికి ఇప్పటికీ రోడ్లు డ్రైనేజీలు పార్కులు కమ్యూనిటీ హాలు డివిజన్లలో కాలనీల సుందరీకరణ చేశామన్నారు. అప్పుడు నగరానికి నాలుగు పార్కులు ఉండే ఇప్పుడు కాలనీకో పార్క్ అయిందన్నారు. హనుమకొండ నగరాన్ని ఎడ్యుకేషన్ హబ్, ఐటీ హబ్, హెల్త్ హబ్ తో పాటు ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దామని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమం అందిందని చెప్పారు. నిన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చిరు వ్యాపారస్తులు అందరిని ఒక కాంప్లెక్స్ పెట్టి ఎనిమిది గంటల చొప్పున షిఫ్ట్ వైస్ విధులు వేస్తామంటూ వారి మనోభావాన్ని దెబ్బతీసే విధంగా హేళన చేస్తున్నారని విమర్శించారు. ఎవరూ ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగూర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను జఖారియా, నర్లగిరి రమేష్, కపిలవాయి రాంబాబు, నల్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలో పాత ముగ్ధంపురం గ్రామంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే గా దొంతి మాధవరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి, రాష్ట్రంలోని పేద ప్రజలకు, నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, ఉప సర్పంచ్ మాజీ నను మాస కర్ణాకర్, క్లస్టర్ ఇంచార్జిలు నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, కుండే కుమార స్వామి, సీనియర్ నాయకులు పోలేపల్లి భిక్షపతి, వేములపల్లి కుమారస్వామి, మేకల చిన్నస్వామి, కట్టూరి లక్ష్మణాచారి, మంచిక స్వామి, వల్ల ఉప్పలయ్య, గుర్రం భిక్షపతి, ఎస్ కే పాషా, ఎస్.కె బొత్త, సంపత్ , భార్గవ్, కొండపర్తి గంగయ్య, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి శూన్యమని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయభేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం గురువారం భీమదేవరపల్లి మండలంలోని గొల్లపల్లి, ముస్తఫ పూర్, గట్ల నర్సింగాపూర్, రాంనగర్, బొల్లోనిపల్లె, మంగళపల్లె, రాంనగర్ తండాల్లో పొన్నం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తొలుత కొత్తకొండలో పలు పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన వారికి పొన్నం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభాకర్ కు ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో జరిగింది ఏమీ లేదని అన్నారు. అసమర్థత ఎమ్మెల్యే వల్ల హుస్నాబాద్ నియోజక వర్గం వెనుకబడి పోయిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేయని ఎమ్మెల్యే ను ఏమనాలో అని అడిగారు. చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నంతో పాటుగా భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి అయిలయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డా. పెరుమాండ్ల రామ కృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు కేతిరి లక్ష్మా రెడ్డి, ప్రకాష్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కొత్తకొండ మాజీ దేవస్థాన చైర్మన్లు చంద్ర శేఖర్ గుప్తా, కనుకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, కన్నె వేన కుమార్ స్వామి, నేతుల సంపత్, సుదర్శన్ రెడ్డి, ఎదులా పురం తిరుపతి, చంద రాజు శంకర్, మాడుగుల చింటు, సయ్యద్ బాషా, గజ్జెల సురేష్, బొల్లం పల్లి కాంతారావు, మాడుగుల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోలు చేయాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో డీసీఎంఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని , ఇప్పుడు దానికి విరుద్ధంగా మండలంలో మాక్స్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, వారు తేమ పేరుతో అధిక కటింగ్ లు పెడుతున్నారఅని దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎడ్లపల్లి గ్రామ రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో మాదిరిగా డీసీఎంఎస్, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తోట శ్రీనివాస్, రాజ సమ్మయ్య, బత్తుల చంద్రయ్య, బుచ్చయ్య, రవి, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

## పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా దీవెన యాత్ర గురువారంతో 18వ రోజుకు చేరగా భాగిర్థిపేట క్రాస్ రోడ్, నుంచి భాగిర్థిపేట, దుంపిల్లపల్లి, గూడేపల్లి, కొడవటంచ, పొనగల్లు, మడతపల్లి, జోగయ్యపల్లి, లింగాల ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామాలలో ప్రజా దీవెన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా దీవెన యాత్రలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి, వైఎస్ఆర్టీపీ జిల్లా ప్రెసిడెంట్ అప్పం కిషన్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు పాల్గొన్నారు. ఈ యాత్రలో గ్రామ గ్రామాన ప్రజలు జీఎస్ఆర్ కు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి, విజయం తిలకం దిద్ది, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ అనునిత్యం భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్తన్నను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుని, భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని తప్పక అమలు చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి ఆస్తులు కాపాడుకోవడానికి, పదవులు అనుభవించడానికి పార్టీ మారిన వ్యక్తి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అని విమర్శించారు. ఎన్నికల్లో రమణారెడ్డి ఓటమి ఖాయమని, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు మన సత్తన్నను లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని వారు తెలిపారు. ప్రజా శ్రేయస్సు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఆయా గ్రామాలల్లో ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మీ దీవెనలిచ్చి గెలిపిస్తే, మీకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఎంపీపీ పున్నం లక్ష్మీ- రవి, రేగొండ మండల మాజీ జడ్పీటీసీ పత్తి వినోద -ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, బలేరావు రామారావు, సూరం వీరేందర్, రూపిరెడ్డిపల్లి సర్పంచ్ బండారి కవిత దేవేందర్, కాంగ్రెస్ నాయకులు పట్టేమ్ శంకర్, పత్తి తిరుపతి, మొట్టే కిరణ్ పటేల్, పొనుగోటి వీరబ్రహ్మం, బానోత్ రవీందర్, గండి తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ ముడుతనపేల్లి శంకరయ్య, గంటే మహిపాల్, మేకల భిక్షపతి, కొలెపాక సాంబయ్య, రోంటాల సదయ్య, క్యాతం సదయ్య, బోయిని వినోద్, మాచర్ల నగేష్, కటంగూరి మనోహర్ రెడ్డి లతో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గండ్ర వెంకట రమణా రెడ్డిని గెలిపించండి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా గురువారం గండ్ర వెంకట రమణా రెడ్డి నామినేషన్ వేశారు. గండ్ర వెంకట రమణా రెడ్డిని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తొలి శాసన సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు బలపరిచారు. అనంతరం జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ముక్తకంఠంతో భూపాలపల్లి నియజవర్గంలో గండ్ర వెంకట రమణా రెడ్డి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కడియం దూకుడు



- - గడ్డం కేశవమూర్తి

**జోరుగా ఎన్నికల ప్రచారం**

**కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన**

**బీఆర్ఎస్‌కే యువత మద్దతు**

**గులాబి జెండా ఎగరాలి**

**స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**

**ఎన్నికల ప్రచారంలో స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జోరు పెంచారు. ప్రతిరోజు సభలు, సమావేశాలు, సమ్మేళనాలతో అదరగొడుతున్నారు. రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన దూకుడు పెంచడంతో వివిధ పార్టీల నుంచి వలసలు అప్రతిహాసంగా సాగుతున్నాయి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కు భారీ మద్దతు లభిస్తుండడంతో కాంగ్రెస్, బీజేపీలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి.**

సుదీర్ఘ రాజకీయ అనుభవం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధి, అంకిత భావం కలిగిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచారంలో దూసుకుపోతున్నారు. నీతి, నిజాయితీలకు పెట్టింది పేరుగా గుర్తింపు పొందిన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ ముందుకు పోతున్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కడియం శ్రీహరి వరంగల్ వాయిస్ ప్రతినిధితో ఆయన మాట్లాడారు. ప్రజలకు సేవ చేసే పార్టీని, నాయకుడికే ఓటర్లు పట్టం కడతారని వివరించారు.



### కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన...

బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. సీఎం కేసీఆర్ తోనే సంక్షేమ పాలన సాధ్యమని, మేనిఫెస్టోలో లేని పథకాలు కూడా అందించామంటూ ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. పేదలకు మేలు చేసే పార్టీ బీఆర్ఎస్ అని దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కానీ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు.

### యువత మద్దతు కడియంకే..

ముఖ్యంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ కే జై కొడుతున్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు. కుల సంఘాలు, మహిళ పొదుపు సంఘాలు, యువత సైతం కడియంకే మద్దతు తెలుస్తున్నారు. అలాగే కడియం యువసేన కూడా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తోంది. పార్టీ కార్యకర్తలు అంతా ఐక్యంగా శ్రమించేందుకు చొరవ తీసుకుంటున్నది. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరుతున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరింతగా పెంపొందించేందుకు మళ్లీ కేసీఆర్ నే సీఎం చేసేందుకు ప్రజలందరూ బీఆర్ఎస్ కు మద్దతు తెలపాలంటున్నారు.

### గులాబీ జెండా ఎగరాలి..


స్టేషన్ ఘన్ పూర్ గడ్డమీద మరోసారి గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనకు శ్రీరామరక్ష అని ఆయన్ని మూడోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. హ్యాట్రిక్ సాధించి అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని హామీలన్నీ అమలు చేస్తామని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి తనను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కడియం శ్రీహరి కోరారు.

### అవినీతికి తావు లేకుండా సేవ చేస్తా :

**– కడియం శ్రీహరి**

పోరాటాలు, త్యాగాలు, కేసీఆర్ ఉద్యమాలతోనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం.. అన్ని కేసీఆరేనని కడియం శ్రీహరి తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అవసరమైన పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ఒక్కో సమస్యను సీఎం క్రమంగా పరిష్కరిస్తుంటే విపక్షాలు మాత్రం గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ పార్టీకి 11సార్లు అవకాశం ఇస్తే ఏం చేసిందని ప్రశ్నించారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, 24గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. రాష్ట్రానికి, సమాజానికి ఎవరు ఉంటే మేలు జరుగుతుందో ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఎవరెన్ని వేషాలు వేసినా కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని కడియం శ్రీహరి తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానన్నారు. నిజాయితీగా, అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ చేస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.















# డీలర్ దయాకర్.. డాలర్ దయాకర్ అయ్యాడు..

## టీడీపీని ముంచింది ఆయనే పాలకుర్తి సభలో రేవంత్



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** ఒకనాటి డీలర్ దయాకర్..డాలర్ దయాకర్ గా అవతరించాడని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీని నిండా ముంచింది ఆయనే అంటూ వివాదాస్పద ప్రకటన చేశారు. పాలకుర్తి గడ్డకు ఒక చరిత్ర ఉంది.. పోరాట పటిమ ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్‌ను చూస్తుంటే దొరల గడీలను బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోందన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు దందాలు చేస్తే... ఝాన్సీ రెడ్డి కుటుంబం పేదలకు సేవలు చేశారని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు కాలేజీలు, ఆసపత్రులకు 80 ఎకరాల భూమి కొంటే దయాకర్ రావు లిటిగేషన్లు పెట్టి ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం రాకుండా అడ్డుకున్నారని దుయ్యబట్టారు. దయాకర్ రావు నమ్మక ద్రోహి... మిత్ర ద్రోహి అంటూ విరుచుకుపడ్డారు. గ్రామపంచాయతీల్లో పనులు చేసిన సర్పంచులకు బిల్లులు రాక తెచ్చిన అప్పులకు మిత్తి పెరిగి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే ఏనాడు ఆ శాఖ మంత్రిగా ఉండి సర్పంచులను పిలిపించి మాట్లాడిన దాఖలాలే లేవంటూ మండిపడ్డారు. శత్రువులతో చేతులు కలిపి, కుట్రలు చేసి తనను జైలుకు పంపారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దయాకర్ రావు పెట్టిన అక్రమ కేసులను ఒక్క కలం పోటుతో తొలగిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తిలో ఈ దొరను..తెలంగాణలో ఆ దొరను ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు.

### నామినేషన్ దాఖలు..

పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మామిడ్ల యశస్విని రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల జాన్సీ రెడ్డితో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామ పత్రాలు అందించారు.

# దత్త క్షేత్రంలో ఘనంగా మహాలక్ష్మి యాగం

## వరంగల్ కు రానున్న శ్రీ దత్త విజయానంద తీర్ద స్వామీ

**వరంగల్ వాయిస్, కల్చరల్ :** దీపావళి పర్వదినం సందర్భంగా నగరానికి అవధూత దత్త పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి వస్తున్నారని, అందులో భాగంగా ఆశ్రమంలో విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దత్త క్షేత్రం ట్రస్ట్ చైర్మన్ వైవీ వామన్ రావు తెలిపారు. గురువారం దత్త క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు కరపత్రాలను ట్రస్ట్ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వామన్ రావు మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదీన శ్రీ స్వామీజీ ఆశ్రమానికి చేరుకుంటారని, ఆదివారం ఉదయం వేద మంత్రాలతో శ్రీ సూక్త లక్ష్మి యాగం అనంతరం ఉదయం 10 గంటలకు వెయ్యి మంది భక్తులచే సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు శ్రీ స్వామీజీ సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సాయంత్రం దివ్యనామ సంకీర్తన భజన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సూక్త యాగం, సాయంత్రం ఆశ్రమంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో శ్రీ చక్రంనకు కొత్త నాణేములతో అర్చన చేస్తారన్నారు. అనంతరం భక్తులకు వాటిని అందజేయనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు, డాక్టర్ కంటేమ్ లక్ష్మి నారాయణ, ప్రొఫెసర్ శివ రామ కృష్ణప్రసాద్, వద్దిరాజు శర్వాణి, చకిలం ఏకంబరం, దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్, అర్చకులు రాపాక గోపికృష్ణ శర్మ, వడిచర్ల శ్రీనివాస్, వెల్డి రవీందర్, ఎల్లయ్య పాల్గొన్నారు.




# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

## భారీ ర్యాలీగా తరలి వచ్చిన నేతలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నామినేషన్ల పర్వం ఊపందుకుంది. అభ్యర్థులందరూ ముహూర్తాలు చూసుకొని నామినేషన్లు వేస్తున్నారు. గురువారం మంచి రోజు కావడంతో అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి.

































EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com